మంగళవారం 25 జూన్ 2024
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## నిరుద్యోగులకు భారీ గుడ్ న్యూస్.. 17 వేల 727 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24 :** నిరుద్యోగులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు 17,727 కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవెల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవాళ్టి నుంచి జులై 24 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు.. పోస్టులను బట్టి 18-30, 20-30, 18-27 ఏళ్ల మధ్య వయసున్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇక పరీక్ష ఫీజు రూ.100 కాగా.. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు మినహాయింపు ఉంది. టైర్-1 పరీక్ష సెప్టెంబర్, అక్టోబర్, టైర్-2 పరీక్ష డిసెంబర్‌లో నిర్వహించనున్నట్లు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తెలిపింది. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://ssc.nic.in/ను సంప్రదించాలని అధికారులు వెల్లడించారు.







గులాబీ పార్టీకి మరో బిగ్ షాక్.. కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. 2లో



తెలంగాణలో 44 మంది ఐఏఎస్ లను బదిలీలు.. 2లో



కేజ్రీవాల్ బెయిల్‌పై ఇయ్యాల హైకోర్టు తుది తీర్పు.. సర్వత్రా ఉత్కంఠ.. 3లో



తొలిరోజు సందడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు.. ఒకరినొకరు పలకరించుకున్న ఆయా పార్టీల ఎంపీలు 3లో

## 18వ లోక్‌సభ సమావేశాలు..

## ఎంపీలుగా ప్రమాణం చేసిన మోదీ, మంత్రులు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24 :** 18వ పార్లమెంట్ సమావేశాలు సోమవారం సందడిగా సాగాయి. సార్వత్రిక ఎన్నికల్లో తమ అద్భుతమైన ప్రదర్శనతో ఉల్లాసంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు.. 18వ లోక్‌సభ సభ్యునిగా ప్రధాని నరేంద్ర మోదీడీ ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు రాజ్యాంగం కాపీలను ఊపుతూ నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. లోక్?సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ముందు వరుసలో కూర్చుని నాయకత్వం వహించారు. గత పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ రెండో వరుసలో కూర్చున్నారు. అయితే.. ప్రతిపక్ష హోదాలో మొదటి వరుసలో కూర్చోవడంపై అతని ముఖంలో సంతోషం కనిపిస్తుంది. ముందు వరుసలో కూర్చున్న వారిలో.. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లతో పాటు సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అవధేష్ ప్రసాద్, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన సుదీప్ బందోపాధ్యాయ ఉన్నారు. అయోధ్యలోని రామమందిరం ఉన్న ఫైజాబాద్ ఎన్నికల్లో విజయం సాధించిన అవధేష్ ప్రసాద్‌పై అఖిలేష్ యాదవ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. పార్లమెంట్‌లోకి అడుగుపెడుతున్నప్పుడు అఖిలేష్ యాదవ్‌తో పాటు అతని భార్య డింపుల్ యాదవ్, మామ రామ్ గోపాల్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలందరూ తనను ముందుకు తీసుకొచ్చారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీతో సమావేశమైన సమయంలో కూడా అఖిలేష్ యాదవ్ అవధేష్ ప్రసాద్ ను తన పక్కనే ఉంచుకున్నాడు.

# 'ఎమర్జెన్సీ' ఒక మచ్చలాంటిది

## మళ్లీ రిపీట్ కావొద్దు:తొలి రోజే విపక్షాలు మోదీ చురక



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24 :** 18వ లోక్?సభ సమావేశాల ప్రారంభం రోజే విపక్షాలకు ప్రధాని నేరంద్ర మోదీ చురకలు అంటించారు. దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించి మంగళవారానికి 50ఏళ్లు పూర్తవుతాయని, మళ్లీ అలాంటి పొరపాటు పునరావృతం కావొద్దన్నారు. ఇకనైనా విపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.1975లో అప్పటి ప్రభుత్వం విధించిన అత్యయిక పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యయిక పరిస్థితి ఒక మచ్చ మోదీ అభివర్ణించారు. మంగళవారం నాటికి ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవుతాయని గుర్తు చేశారు. 50ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని అన్నారు. ఈ మేరకు 18వ లోక్‌సభ తొలి సమావేశాలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు.'కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు. కొత్త పార్లమెంటులో 18వ లోక్‌సభ సమావేశమవుతోంది. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకుసాగుదాం. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. ప్రజలు మా విధానాలను విశ్వసించారు' అని ప్రధాని మోదీ అన్నారు.

## పంచె కట్టులో పార్లమెంట్ లోకి కిషన్ రెడ్డి ఎంట్రీ

### తెలుగులో ప్రమాణం చేసిన కేంద్ర మంత్రులు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24 : పార్లమెంట్ లోకి పంచె కట్టులో కిషన్ రెడ్డి అడుగుపెట్టారు. తెలుగు తనం ఉట్టి పడుతూ కిషన్ రెడ్డి పార్లమెంట్ లో ప్రవేశించారు. అనంతరం సికింద్రాబాద్ ఎంపీగా కిషన్ రెడ్డి తెలుగులో లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేశారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం నేతృత్వంలో 18వ లోక్‌సభ జరుగుతోంది. సమావేశం ప్రారంభమైన తొలిరోజు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తిహరి మహతాబ్ ప్రమాణం చేయించారు. ఈ క్రమంలో తెలంగాణలోని సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలిచిన ఎంపీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి గెలిచిన బండి సంజయ్ ప్రమాణ స్వీకారం చేశారు.

## హైకోర్టును ఆశ్రయించిన మాజీ సీఎం కేసీఆర్ .. ఎందుకంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24 :** గతంలో రైల్ రోకో విషయంలో తనపై నమోదైన కేసులో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సోమవారం హైకోర్టును ఆశ్రయించారు. ప్రజాప్రతినిధుల కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలంటూ పిటిషన్‌లో కోరారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారని కోర్టుకు పోలీసుల నివేదిక ఇవ్వగా, తాను మాత్రం ఎలాంటి రైలు రోకోకు పిలుపునివ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసులు నమోదు చేశారని కేసీఆర్ మండిపడ్డారు. రైల్ రోకో ఘటన తర్వాత మూడేళ్లకు తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. ఆ కేసుకు ఎలాంటి బలం లేదని పిటిషన్లో తెలిపారు. కాగా 2011 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో రైల్ రోకోకు కేసీఆర్ పిలుపునిచ్చారని కోర్టుకు పోలీసులు నివేదించారు.



## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ

### రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24 :** కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించారు. సీఎం రేవంత్ వెంట కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి త దితర ఎంపీలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా తెలం గాణలోని వివిధ రక్షణ శాఖ భూముల బదలాయింపుపై విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూమిని అప్పగించాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే, కరీంనగర్, రామగుండం కనెక్టివిటీ కోసం రక్షణ శాఖ భూముల అప్పగింతపై కూడా విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.. ఆ భాగంలో మినహా స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండం ను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రిని కోరారు.

## భార్య కోరిక తీర్చడం కోసం దొంగగా మారాడు

- గోవా టూర్ కోసం చైన్ స్నాచింగ్ చేశాడు!
- దొంగిలించిన బంగారం తాకట్టు పెట్టి ఫుల్ ఎంజాయ్...సీన్ కట్ చేస్తే...అంబర్ పేట పీఎస్



డీసీపీ చేతుల మీదుగా నగదు రివార్డు అందుకుంటున్న అంబర్ పేట సీఐ డి.అశోక్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 24 :భార్య విలాసాల కోరిక తీర్చడం కోసం ఓ భర్త దొంగగా మారి పోలీసులకు చిక్కిన ఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఓ మహిళ మెడలో చోరీ చేసిన బంగారు పుస్తెల తాడును తాకట్టు పెట్టి వచ్చిన నగదుతో భార్యతో కలిసి గోవా వెళ్లి ఫుల్లుగా ఎంజాయ్ చేశారు. చివరకు అంబర్ పేట పోలీసులకు పట్టుబడి జైలు పాలయ్యాడు.సోమవారం అంబర్ పేట పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశశలో ఈస్ట్ జోన్ డీసీపీ ఆర్. గిరిధర్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉప్పల్ కు చెందిన గడ్డం పవన్ కుమార్ కుమారుడు సునీత్ కుమార్ (24) నగరంలోని డెక్కన్ ఈవెంట్ సంస్థలో ఆర్గనైజర్ గా పని చేస్తుంటాడు. కాగా.. ఇతనికి నగరానికి చెందిన ఓ మహిళతో గత తొమ్మిది నెలల క్రితం వివాహం కాగా భార్య విలాసవంతమైన జీవనం కోసం ఒత్తిడి చేస్తోంది. దీంతో భార్య సరదాలు తీర్చడం కోసం దొంగగా మారాడు. ఈ నెల 19న అంబర్ పేట డీడీ కాలనీలో ఎండోమెంట్ శాఖలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేసి రిటైర్ అయిన డి.పారిజాత (65) ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుతుండగా ఇదే అదునుగా భావించిన సునీత్ కుమార్ ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెల తాడును తెంపుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. దొంగిలించిన పుస్తెలతాడును సికిందరాబాద్ లో వన్ గ్రామ్ ఆభరణాలు విక్రయించే పి. వెంకటేశ్వర్లు సాయంతో ఈసీఐఎల్ లోని కృష్ణ జువెలర్స్ యజమాని రాకేష్ రాథోడ్ వద్ద తాకట్టు పెట్టాడు. తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బుతో సునీల్ కుమార్ తన భార్యతో కలిసి గోవా వెళ్లి రెండు రోజుల పాటు ఫుల్లుగా ఎంజాయ్ చేశాడు. బాధితురాలు పారిజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితులు గోవాలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్ళగా అక్కడి నుంచి తమిళనాడు నాగపట్నం వెళ్తున్న క్రమంలో వారిని అరెస్టు చేసి అంబర్ పేటకు తరలించారు. సునీల్ కుమార్ తో పాటు ఇతనికి సహకరించిన పి.వెంకటేశ్వర్లు, రాజేష్ రాథోడ్ ను అరెస్టు చేసి వీరి వద్ద రెండు తులాల బంగారు పుస్తెలతాడుతో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు ఈ సమావేశంలో కాచిగూడ ఏసీపీ రఘు అంబర్ పేట సీఐ డి.అశోక్, అంబర్ పేట డీఐ మల్లేశ్వరి, నల్లకుంట సీఐ జగదీశ్వర్ తదితరులు ఉన్నారు. కేసును చేధించిన అధికారులను డీసీపీ అభినందించి సీపీ సూచనల మేరకు వారికి నగదు రివార్డులు అందజేశారు.



అంబర్ పేట పీఎస్ లో వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్


## కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### చరిత్ర పునరావృతం అవుతుంది.. కేటీఆర్ సంచలన ట్వీట్..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24 :** హస్తం పార్టీలో మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలైంది.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి.. మొదట్లో ముగ్గురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరగా.. ఇటీవల మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి.. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.. అయితే.. కేసీఆర్ కుటుంబానికి సాన్నిహిత్యంగా ఉండే వారే పార్టీను వీడుతుండటం.. ప్రస్తుత ఫిరాయింపు రాజకీయ పరిస్థితులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చరిత్ర పునరావృతం అవుతుంది%%% అంటూ కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్న పార్టీ ఫిరాయింపుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. అధికారంలో ఉన్నామని వీర్రవీగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ కు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల శక్తి ఎప్పుడు అధికారంలో ఉన్నవారి కన్నా కూడా బలంగా ఉంటుందని కేటీఆర్ అన్నారు.. 2004-06 సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది. అప్పుడు కూడా బీఆర్ఎస్ ఇబ్బందులను ఎదుర్కొంది. ఇలాంటి కష్టసమయాలు బీఆర్ఎస్ కు కొత్త కాదు. కానీ కాంగ్రెస్ పార్టీ నీతి లేని వ్యవహారాలపై తెలంగాణ ప్రజలు ఆందోళనను ఉధృతం చేశారు. ఈ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ తల వంచక తప్పలేదన్నారు. ప్రస్తుతానికి తమ పార్టీ ఎమ్మెల్యేల ను ఫిరాయింపులకు పాల్పడేందుకు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మళ్లీ కచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారు. చరిత్ర పునరావృతం అవుతుంది.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

మిగతా..





## ఢిల్లీల సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

### పీసీసీ చీఫ్ పదవిపైనే కీలక చర్చ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24 : సీఎం రేవంత్ రెడ్డితోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో బిజీబిజీగా ఉన్నారు. ఈ నెల 27తో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించి మూడేండ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో కొత్త పీసీసీ సారథిని నియమించాల్సి ఉంది. ఎవరికి వారుగా పీసీసీ చీఫ్ పోస్టు కోసం ప్రయత్నాలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలువనున్నారని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ హస్తినలోనే ఉండి ఏఐసీసీ పెద్దలతో భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ గా ఎవరిని నియమించాలనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు ఢిల్లీ వెళ్లడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. పీసీసీ చీఫ్ పదవి రేసులో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీనియర్ నేతలు మధుయాష్కీ గౌడ్, జగ్గారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నట్టు గత కొంత కాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని బలోపేతం చేయడంపై కాంగ్రెస్ అధినాయకత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ నెలాఖరు నాటికి పీసీసీ చీఫ్ ను నియమించే అవకాశాలున్నాయి. అదే విధంగా నామినేటెడ్ పదవులకు సంబంధించిన జాబితా ఇప్పటికే ఏఐసీసీ దగ్గర ఉంది. దీనిపై ఆమోదముద్ర పడాల్సి ఉంది. దీంతోపాటు వచ్చే నెల 2న రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని, వాకిటి శ్రీహరికి మంత్రిపదవి వస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవలే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. క్యాబినెట్ లో ఆరు మంత్రిపదవులకు స్పేస్ ఉంది. ఎవరెవరిని కేబినెట్ లోకి తీసుకోవాలి.. ఏయే పోర్ట్ ఫోలియోలు కేటాయించాలి.. తదితర అంశాలను చర్చించే అవకాశం ఉంది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24: తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్‌లో 63.86 శాతం, వొకేషనల్‌లో 53.24 శాతం, సెకండియర్‌లో 43.77 శాతం, వొకేషనల్‌లో 51.12 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్టియర్‌లో బాలికలు 70.26 శాతం ఉత్తీర్ణత సాధిచంగా, బాలుడు 58.39 శాతం సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో 47.54 శాతం, బాలురు 41.37 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల కోసం %ఫ్త్రజూం:7/స్త్రఎఅవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌ను క్లిక్ చేయొచ్చు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## వచ్చే నెలలో ఏపీ బడ్జెట్ సమావేశాలు..పూర్తిస్థాయి బడ్జెట్‌పై కసరత్తు షురూ




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 24: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం.. పూర్తిస్థాయి బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది.. ఎన్నికల కంటే ముందు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది అప్పటి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్.. అయితే, వచ్చే నెలాఖరుతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు ముగియనుంది.. ఈ నేపథ్యంలో.. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది చంద్రబాబు నాయుడు గవర్నమెంట్.. దీని కోసం వచ్చే నెల (జులై) మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది.. ఈ సమావేశాల్లో ఆగస్టు 2024 నుంచి మార్చి 2025 వరకు అవసరమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. ఆమోదం తెలపడానికి ఈ అసెంబ్లీ సమావేశాలను ప్రత్యేకంగా నిర్వహించనున్నారు.. అయితే, త్వరలో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారయ్యే అవకాశం ఉంది.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. రాష్ట్రంలో తాజాగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను రూపొందించి.. అసెంబ్లీలో ప్రవేశపెట్టడం.. చర్చ అనంతరం ఆమోదింపజేయడం అజెండాగా ఈ సమావేశాలు సాగనున్నాయి.

కాగా, సోమవారం తొలి కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఏపీ సర్కార్.. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మూడున్నర గంటలపాటు సాగిన సమావేశంలో.. కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. అంతేకాదు.. కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.. ముఖ్యంగా సీఎం చంద్రబాబు చేసిన తొలి ఐదు సంతకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మెగా డీఎస్సీ, పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, స్కిల్ సెన్సస్ కు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది.. ఇక, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. కేబినెట్ భేటీలో శ్వేత పత్రాల విడుదలపై చర్చ జరిగింది.. ఏడు అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు నిర్ణయం తీసుకున్నారు.. గత ప్రభుత్వ పరిపాలనపై శ్వేత పత్రాలు విడుదల చేయడం వల్ల ప్రజలకు వాస్తవాలు తెలపాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు చంద్రబాబు. వ్యవస్థలను పరిపాలనను వైఎస్ జగన్ ప్రభుత్వం ఏ స్థాయిలో ధ్వంసం చేసిన విధానాన్ని వైట్ పేపర్లలో తెలపాలని పలువురు మంత్రులు సూచించారు.



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 24: టాలీవుడ్ నిర్మాతల బృందం నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసింది. అల్లు అరవింద్, దిల్ రాజు, ఏఎం రత్నం, అశ్వనీదత్, యలమంచిలి రవిశంకర్, నవీన్ ఎర్నేని, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సురేశ్ బాబు, సుప్రియ, బన్నీ వాస్, ఎన్వీ ప్రసాద్, నాగవంశీ, టీజీ విశ్వప్రసాద్, వంశీకృష్ణ ఈ మధ్యాహ్నం విజయవాడలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అప్పటికి క్యాబినెట్ సమావేశం ముగించుకుని వచ్చిన పవన్ కల్యాణ్... సినీ నిర్మాతలతో భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన సమావేశంలో ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. పిఠాపురంలో గెలిచి ఏపీ డిప్యూటీ సీఎం అయిన సందర్భంగా పవన్ కల్యాణ్ ను నిర్మాతలు అభినందించారు. మంత్రిగానూ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మళ్లీ మంచిరోజులొస్తాయి.. ధైర్యంగా ముందుకెళ్దాం: వైఎస్ జగన్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 24: చెప్పిన మంచి పనులన్నీ చేశాం.. రాష్ట్రంలో ప్రతీ కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందన్నారు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మూడు రోజులపాటు సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటించిన ఆయన.. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. "ఎవరూ అధైర్యపడొద్దు, రాబోవు కాలం మనదే, ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉంది, భవిష్యత్ మనదే. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా మన పార్టీ శ్రేణులు అడుగులు వేయాలి. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం, మళ్ళీ మంచిరోజులు వస్తాయి" అని వైఎస్ జగన్ అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా.. వైఎస్ జగన్‌కు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. మూడు రోజులపాటు భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో జగన్ మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు.

## 28న వరంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24:** ఈ నెల 28న వరంగల్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. వరంగల్ నగరం అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఈనెల 28న హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కుడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. 28వ తేదీన జరిగే సమీక్ష సమావేశానికి కావలసిన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులకు సీఎంవో ఆదేశించింది. అండర్ డ్రైనేజీ పనులు, ఎంజీఎం హాస్పిటల్ అభివృద్ధి.. నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులతో పాటు కూడా పరిధిలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.



## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన లోకేష్.. భావోద్వేగానికి గురైన భువనేశ్వరి

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 24:ఆంధ్రప్రదేశ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌కు అభినందనలు తెలుపుతూ.. భావోద్వేగానికి గురయ్యారు నారా భువనేశ్వరి.. మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తనయుడు లోకేష్ కు అభినందనలు తెలిపిన ఆమె.. అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తావనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యను మెరుగుపరచి, ఐటీ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ప్రజా సేవ చేస్తూనే రాష్ట్రాన్ని సుభిక్ష మార్గంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరుకుంటున్నాను అని.. పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నా అని తన ప్రకటనలో పేర్కొన్నారు.


### ఎమ్మెల్యేల అనర్హత వేటు..

## సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న బీఆర్ఎస్ పార్టీ




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావొస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనెల 27వ తేదీన హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపైన విచారణ ఉన్నది. హైకోర్టు వెంటనే న్యాయ ప్రకారం నిర్ణయం తీసుకొని%ొ% దానం నాగేందర్ పైన అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లేలా నిర్ణయం తీసుకుంది బీఆర్ఎస్ పార్టీ. దానం నాగేందర్‌తో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

# తెలంగాణలో 44 మంది ఐఏఎస్‌ల బదిలీలు..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24: రాష్ట్రంలో 28 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందే.. పలువురు జిల్లా ఎస్పీలు, ఆ స్థాయి అధికారులు బదిలీ అయ్యారు. అయితే ఇప్పుడు తాజాగా.. తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రోనాల్డ్ రోజ్‌ను విద్యుత్ శాఖకు బదిలీ చేయడంతో ఆమ్రపాలి కాటాను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సవ్యసాచి ఘోష్, లేబర్ ఎంప్లాయిమెంట్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, టూరిజం, స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా వాణీ ప్రసాద్‌లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. స్పోర్ట్స్ ఎండీగా బాలాదేవి ఐఎఫ్ఎస్ నియమితులయ్యారు. ఇక విద్యుత్ శాఖ కార్యదర్శిగా రోనాల్డ్ రోస్ నియామకమయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ ఐపీఎస్ నియమించింది. హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ ఐఏఎస్ గా నియమయించింది. ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శిగా హరిచందన ఐఏఎస్ ను నిమించింది. టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ ను నియమితులయ్యారు. హౌసింగ్ స్పెషల్ సెక్రటరీగా గౌతం ఐఏఎస్ నియమించారు. అలుగు వర్షిణి ఐఏఎస్ సాంఘిక సంక్షేమ విద్యాశాఖ కార్యదర్శిగా.. వాటర్ బోర్డు ఎండీగా అశోక్ రెడ్డి ఐఏఎస్ నియమించారు. ఐటీ డిప్యూటీ సెక్రటరీగా భవిష్ మిశ్రా ఐఏఎస్.. కాలుష్య నియంత్రణ కార్యదర్శిగా జి.రవి ఐఏఎస్‌ను నియమించింది ప్రభుత్వం. మత్స్యశాఖ డైరెక్టర్‌గా ప్రియాంక అలా ఐఏఎస్ కాగా.. టూరిజం డైరెక్టర్‌గా త్రిపాఠి ఐఏఎస్ ను నియమితులయ్యారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నరసింహారెడ్డి ఐఏఎస్ బాధ్యతలు ఇచ్చారు.

## వైద్యారోగ్య శాఖ మంత్రితో చర్చలు అసంపూర్ణం..

### సమ్మె యథాతథం : జూడాలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24: తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో జూనియర్ డాక్టర్లు సోమవారం మధ్యాహ్నం చర్చలు నిర్వహించారు. అయితే, ఈ చర్చలు అంసపూర్తిగా ముగిశాయని జూడాలు పేర్కొన్నారు. కొన్ని ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని ప్రతిపాదనలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డాక్టర్ల భద్రత గురించి ఆలోచిస్తామని, స్టైఫండ్‌కు గ్రీన్ ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వైద్యారోగ్య శాఖ మంత్రి చెప్పినట్లు జూనియర్ డాక్టర్లు పేర్కొన్నారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్ర స్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెలా స్టైఫండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ. 1.25 లక్షల గౌరవ వేతనం, మెడికల్ కాలేజీల్లో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, డాక్టర్లపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు.

## గులాబీ పార్టీకి మరో బిగ్ షాక్.. కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 24: తెలంగాణలో మళ్లీ హస్తం షో మొదలయింది. ఫస్ట్ సీజన్‌లో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.. తాజాగా సెకండ్ సీజన్‌ను స్టార్ట్ చేశారు. మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీని వీడడంతో ఇప్పటికే షాక్ మీదున్న బీఆర్ఎస్‌కు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మరో షాక్ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. సంజయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు బరిలో దిగిన సంజయ్..రెండు సార్లూ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిపై గెలుపొందారు. కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు సన్నిహితంగా మెలిగే సంజయ్, ఇలాంటి ట్విస్ట్ ఇస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ఊహించలేదు. పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికపై బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన రోజునే తన ప్రత్యర్థి అయిన సంజయ్, కాంగ్రెస్ పార్టీలో చేరటం ఆసక్తి రేపుతోంది. సంజయ్ చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. బీఆర్ఎస్‌కు చెందిన దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, సంజయ్ కారుకు గుడ్‌బై చెప్పి, హస్తం పార్టీలో చేరిపోయారు.కాగా...బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫ్యామిలీకి సన్నిహితునిగా, సౌమ్యునిగా ముద్రపడ్డ డాక్టర్ సంజయ్ పార్టీ ఫిరాయించడం సరికొత్త చర్చకు దారి తీసింది.

# పుట్టిన 2 రోజులకే కవల కూతుళ్లను చంపిన తండ్రి! ఎందుంటే ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24: దేశ రాజధానిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పిల్లలు లేని తల్లిదండ్రులు ఎంతో బాధపడుతుంటే.. ఈ కసాయి తండ్రి మాత్రం కవల ఆడపిల్లలు పుట్టారని చంపేశాడు. ఇద్దరు ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదని.. ఈ క్రమంలో తండ్రి, అతని కుటుంబం ఆ పిల్లలను చంపి.. పూడ్చిపెట్టారు. కాగా.. ఈ ఘటనపై నిందితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో.. ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి, న్యాయ ఆదేశాల మేరకు శిశువుల మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం నవజాత శిశువుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంజయ్ గాంధీ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాతే మృతికి గల కారణాలు వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. దీంతో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. నిందితుడి తండ్రిని అదుపులోకి తీసుకున్నారు. కాగా.. నిందితుడు పరారీలో ఉన్నాడు. ఎఫ్ఐఆర్ ప్రకారం.. పూజా సోలంకి అనే మహిళ ఇటీవల ఇద్దరు కవల ఆడపిల్లలకు జన్మనిచ్చింది. జూన్ 1న.. పూజ తన బిడ్డలతో సహా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయింది. ఆమె రోహ్‌తక్‌లోని తన తల్లి ఇంటికి వెళ్లాలనుకుంది. కానీ ఆమె భర్త నీరజ్ సోలంకి తన కారులో శిశువులను ఎక్కించుకుని వెళ్లిపోయాడు. మరొక కారులో తల్లిని ఫాలో కావాలని చెప్పాడు. అయితే మధ్యలో నీరజ్ రూటు మార్చాడు. అయితే.. పూజ సోదరుడు నీరజ్‌కు ఫోన్ చేస్తే.. కాల్ కనెక్ట్ కాలేదు. అనంతరం.. శిశువులను నిందితుడు హత్య చేసి పాతిపెట్టాడు. ఈ ఘటనకు పాల్పడింది నీరజ్ కుటుంబీకులేనని పూజా సోదరుడు గుర్తించారు. కాగా.. పూజ 2022లో నీరజ్‌ని వివాహం చేసుకుంది. ఎఫ్ఐఆర్ లో.. పూజ అత్తమామలు కట్నం కోసం ఆమెను వేధించేవారని తెలిపింది.

# తొలిరోజు సందడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు...

## ఒకరినొకరు పలకరించుకున్న ఆయా పార్టీల ఎంపీలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24: 18వ పార్లమెంట్ సమావేశాలు సోమవారం సందడిగా ప్రారంభమయ్యాయి. ఎన్నికైన ఎంపీలతో పార్లమెంట్ పరిసరాలు ఉల్లాసంగా కనిపించాయి. ఒకరికొకరు పలకరించుకుంటూ సందడిగా కనిపించింది. ముందుగా ప్రొటెం స్పీకర్‌గా ఒడిశాకు చెందిన బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్ చేత రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, రాష్ట్రపతి ఛైర్మన్ హాజరయ్యారు. ఇక లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ సీటులో.. ప్రొటెం స్పీకర్ భర్తృహరి ఆశీనులయ్యారు. అనంతరం ఎన్నికైన ఎంపీల చేత ప్రమాణం చేయించారు. సోమ, మంగళవారాల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం జరగనుంది. ఇక బుధవారం (జూన్ 26) లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరగనుంది.

హిమాచల్‌ప్రదేశ్ మండీ నియోజకవర్గం నుంచి ఎన్నికైన బీజేపీ అభ్యర్థి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సందడి చేశారు. ఆమెతో ఫొటోలు దిగేందుకు పలువురు పోటీ పడ్డారు. ఇక కాంగ్రెస్‌కు చెందిన ఎంపీలతో బీజేపీ ఎంపీలు పలకరింపులతో ఉల్లాసంగా సాగింది. ఇక రాహుల్ గాంధీ తన సహచర ఎంపీలతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇక ఈసారి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ ఎక్కువ లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. తన సహచర ఎంపీలు, భార్యతో కలిసి అఖిలేష్ యాదవ్ సందడి చేశారు. అలాగే కర్ణాటక నుంచి కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కుమారస్వామి.. కలిసిన వారందరికీ అభివాదం చేశారు. ఇక కృష్ణానగర్ ఎంపీ మహువా మొయిత్రా కూడా ఉల్లాసంగా కనిపించారు. ఇక సోనియాగాంధీ రాజ్యసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి సభ్యులతో ఫొటోలు దిగారు.


# రూ.9వేల కోసం బావ బావమరిది మధ్య తలెత్తిన వివాదం

## ఒకరి హత్య.. మరో ముగ్గురిపై కత్తిపోట్లకు దారితీసిన వైనం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 24: కేవలం రూ.9వేల రూపాయలకోసం బావ బావమరిదిల మధ్య తలెత్తిన వివాదం హింసాత్మకంగా మారింది. ఇరువురి తరపున వర్గీయులు పరస్పర దాడులకు పూనుకున్నారు. ఈ ఘటనలో ఒకరు హత్యకు గురికాగా, మరో ముగ్గురు కత్తిపోట్లకు గురయ్యారు. దాడికి పాల్పడ్డ 18మంది నిందితుల్లో 12మందిని శాలిబండా పోలీసులు అదుపులోకి తీసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించారు. పురాణా హవేలిలో సోమవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో సౌత్? జోన్? డీసీపీ స్నేహ వివరాలను వెల్లడించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పాతబస్తీకి చెందిన మజర్, సోహైల్‌లు బావ బావమరిదిలు. గత కొంత కాలంగా వీళ్లిద్దరి మధ్య డబ్బులు ఇచ్చిపుచ్చుకోవడాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మజర్ సోహైల్ వద్ద రూ.9వేల రూపాయలను అరువుగా తీసుకుని సతాయిస్తున్నాడు. దీంతో ఈ నెల 18వ తేదీన రాత్రి పాతబస్తీ మక్కా కాలనీలోని ఫ్యాన్సీ చికెన్ సెంటర్‌లో డబ్బుల విషయమై వీరిద్దరి మధ్య వివాదం తలెత్తింది. ఆ వివాదం కాస్త చిలికి చిలికి హింసాత్మకంగా మారింది. సోహైల్ తరపున వచ్చిన వాజిద్‌పై మజర్ వర్గీయులు కాలాపత్తర్‌కు చెందిన రౌడీషీటర్ 14 కేసులలో నిందితుడైన మొహమ్మద్ అసద్ (35), నాలుగు కేసులలో నిందితుడైన హుస్సేన్ పాషా అలియాస్ అఫు (23), మొహమ్మద్ సుభాన్ ఖాన్(20), మొహమ్మద్ అన్వర్ అలియాస్ అన్న (34), మేషాన్ బిన్ సమద్? మిశ్రీ (32), ఇమ్రాన్, గౌస్? , మొహ్మద్ అబ్నాన్ ఉద్దీన్ (26), సోహైల్, మొహమ్మద్ ఇస్మాయిల్ అలియాస్ ఖుర్రం (37), సైఫ్ అలీఖాన్ అలియాస్ అర్బాస్ (21), అబ్దుల్లాఖాన్ (18), షేక్ దస్తగిర్ (20), సయ్యద్ యాకుబ్ అలీ (19), ఉస్మాన్ బిన్ ఖాలీద్ యామని (22), అమన్ అలీ హాష్మి (18), దస్తగిరిలు కత్తులతో అటాక్ చేసి దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో గాయపడిన వాజిద్‌కు సహాయం చేయడానికి అతని సోదరులు సాజిద్, ఖదీర్‌లు అక్కడికి వచ్చారు. వాళ్లపై కూడా కత్తులతో దాడిచేశారు. ఆ సమయంలో ఫాతిమా ఆసుపత్రి దగ్గరి నుంచి వెళ్తున్న సయ్యద్ ఫకృద్దీన్ అలియాస్ రఫిక్ అలియాస్ షిమ్లాన్ పైన కూడా కత్తులతో దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన సయ్యద్ ఫకృద్దీన్ అక్కడిక్కడే మృతిచెందగా, వాజిద్, సాజిద్, ఖదీర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 18మంది పై శాలిబండా పోలీసులు కేసులు నమోదు చేశారు. 18మందిలో 12మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# అమ్మకానికి స్వర్గంల ప్లాట్లు..ఏకంగా దేవుడి పక్కనే ఇల్లు కట్టుకోవచ్చంట..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24: చంద్రుడిపై రియల్ ఎస్టేట్ ఇటీవల జోరుగా జరిగింది. చంద్రయాన్ 3 ప్రాజెక్టు విజయవంతమై విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై దిగిన తర్వాత అక్కడి ల్యాండ్ కొని, తమకు ప్రియమైన వారికి బహుమతిగా ఇచ్చే వారి సంఖ్య పెరిగింది. దీనిని స్ఫూర్తిగా తీసుకున్నాడో ఏమో కానీ స్పెయిన్ కు చెందిన ఓ చర్చి పాస్టర్ ఏకంగా స్వర్గంలోనే భూములు అమ్ముతానంటూ ఆన్ లైన్ లో ప్రకటనలు గుప్పించాడు. చదరపు మీటర్‌కు కేవలం వంద డాలర్లేనని చెబుతూ.. స్వర్గంలోని స్పెషల్ ఏరియాలో ఒక్క ప్లాట్ కొనుక్కుంటే సాక్షాత్తూ దేవుడి పక్కనే ఉండొచ్చని ప్రచారం చేశాడు. స్వర్గంలో రియల్ ఎస్టేట్ ఏంటయ్యా అనే వాళ్లకు ఇంకో షాకింగ్ విషయమూ చెప్పాడు. అదేంటంటే.. ఈ దందాకు దేవుడి అనుమతి కూడా ఉందట. 2017లో దేవుడితో జరిగిన ఓ సమావేశంలో తాను ఈ రియల్ ఎస్టేట్ ప్రతిపాదనను ఆయన ముందుంచానని, దీనిని పరిశీలించి దేవుడు ఓకే చెప్పాడని తెలిపాడు .స్వర్గంలో ప్లాట్స్ అమ్ముతున్నాం అంటూ సదరు చర్చి ఫాస్టర్ ఓ బ్రోచర్ కూడా ప్రింట్ చేసి జనాలకు పంచాడు. అందులో మేఘాల మధ్యలో ఓ విల్లా, దానిని చేరుకునేందుకు మెట్లగుండా వెళుతున్న ఓ కుటుంబం ఫొటోను అచ్చు వేయించాడు. దేవుడి చెంతనే నివాసం ఉండే అవకాశం.. దీనికి మాది గ్యారంటీ అంటూ నగదు చెల్లించేందుకు రకరకాల ఆప్షన్స్ కూడా ఇచ్చాడు. అన్ని క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు గూగుల్ పే, యాపిల్ పే వంటి యూపీఐ పేమెంట్ సదుపాయం కూడా ఉందని చెప్పాడు. స్వర్గంలో భూములు అమ్ముతానని ఫాస్టర్ చెప్పడం సరే, ఆ మాటలు నమ్మేదెవరు, కొనేదెవరు అనుకునేరు.. ఎందుకంటే ఇప్పటికే సదరు పాస్టర్ స్వర్గంలో భూముల అమ్మకం ద్వారా లక్షలాది డాలర్లు ఆర్జించాడట. ఇప్పుడే కాదు, గతంలోనూ ఇలాంటి డీల్ ఒకటి ఉగాండాలో జరిగింది. యూనివర్సల్ అపొస్తోల్ చర్చి ఫాస్టర్ ఫ్రెడ్ ఇసాంగా కూడా ఇలాగే స్వర్గంలో భూములు అమ్ముతానంటూ ప్రకటనలు గుప్పించాడు. దీంతో ఆయన ఫాలోవర్లు కొంతమంది స్వర్గంలో ప్రాపర్టీ కొనుగోలు చేసేందుకు భూమి మీద తమకున్న ఆస్తులన్నీ అమ్ముకున్నారు.

# కేజ్రీవాల్ బెయిల్‌పై ఇయ్యాల హైకోర్టు తుది తీర్పు.. సర్వత్రా ఉత్కంఠ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24: లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు రెగ్యులర్ బెయిల్ వచ్చినట్లే వచ్చి ఆవిరైపోయింది. బెయిల్ సంతోషం ఆప్ నేతలకు ఎన్నో గంటలు లేకుండా పోయింది. ఢిల్లీ కోర్టు.. కేజ్రీవాల్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. అంతే రౌస్ అవెన్యూ తీర్పుపై న్యాయస్థానం స్టే విధించింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలంతా ఒక్కసారిగా నిరాశకు గురయ్యారు. మూడు రోజుల పాటు బెయిల్‌ను హైకోర్టు పెండింగ్‌లో పెట్టింది. మరోవైపు హైకోర్టు నిర్ణయాన్ని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే హైకోర్టు తీర్పు వరకు వేచి ఉండాలని సూచించింది. ఇదిలా ఉంటే కేజ్రీవాల్ బెయిల్ రద్దుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు మంగళవారం తీర్పు ఇవ్వనుంది. ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఈడీ హైకోర్టుకు వెళ్లడంతో దానిని ఢిల్లీ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై సోమవారం కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే మధ్యంతర స్టేపై తాము జోక్యం చేసుకోబోమని, హైకోర్టు తుది తీర్పు ఇచ్చిన తర్వాతే విచారిస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో కేజ్రీవాల్ బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు ఏం తేలుస్తుందనేదానిపై ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# వయనాడ్‌లో ప్రియాంక పోటీ...రాబర్ట్ వాద్రా ఏమన్నారంటే..!



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24: వయనాడ్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక పోటీ చేయడాన్ని ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్వాగతించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వయనాడ్‌లో రాహుల్‌ను ఆదరించినట్లుగానే.. ప్రియాంకను కూడా ఆదరిస్తారని తెలిపారు. ప్రియాంక వయనాడ్ నుంచి పోటీ చేయడం చాలా సంతోషం అని తెలిపారు. వయనాడ్ ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను ప్రియాంక నెరవేరుస్తారని చెప్పారు. వయనాడ్ ప్రజలు ప్రియాంకను భారీ మెజార్టీతో గెలిపించి.. పార్లమెంట్‌కు పంపాలని ప్రజలకు రాబర్ట్ వాద్రా విజ్ఞప్తి చేశారు. ఎప్పట్నుంచో ప్రియాంక గాంధీ రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం జరిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లోనే ప్రియాంక పోటీ చేస్తారని వార్తలు వినిపించాయి. కానీ ఆమె పోటీ చేయలేదు. ప్రచారంలో మాత్రం ప్రియాంక దూసుకుపోయారు. అన్ని రాష్ట్రాల్లో ఇండియా కూటమి తరపున అభ్యర్థులకు ప్రచారం చేశారు. అయితే రాహుల్ గాంధీ తాజాగా జరిగిన ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే రాహుల్.. వయనాడ్ సీటును వదులుకున్నారు. దీంతో ప్రియాంక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కింది. వయనాడ్ నుంచి ప్రియాంకను దించాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉంటే రాహుల్ పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ భారీ విజయం సాధించారు.

# నాసాపై కేసు వేసిన ఫ్లోరిడా నివాసి..ఎందుకో తెలిస్తే షాకే..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24: అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా పేరిట ఎన్నో రికార్డులు ఉన్నాయి. అంతరిక్ష విజ్ఞాన రంగంలో ప్రజలు ఈ ఏజెన్సీ పేరును ఎంతో గౌరవంగా తీసుకుంటారు. అయితే.. ఇప్పుడు నాసాకి ఓ వ్యక్తి పెద్ద షాక్ ఇచ్చాడు. అతను అంతరిక్ష సంస్థపై కేసు పెట్టాడు. ఈ వ్యక్తి అమెరికాలోని ఫ్లోరిడాలోని నేపుల్స్ నివాసి. 80,000 డాలర్లు అంటే దాదాపు రూ. 67 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని నాసా నుంచి డిమాండ్ చేశాడు. అసలేం జరిగిందంటే..నేపుల్స్‌లోని అలెండ్రో ఒటెరో ఇంటిపై అంతరిక్షం నుంచి శిథిలాలు పడ్డాయి. ఈ శిథిలాలు అతని ఇంటి పైకప్పు నుంచి నేల వరకు రంధ్రం చేసాయి. ఈ సంఘటన జరిగినప్పుడు అలెండ్రో ఒటెరో ఇంట్లో లేడు. తన కుటుంబంతో సెలవులో బయటకు వెళ్లాడు. ఇంట్లో అతని కుమారుడు డేనియల్ మాత్రమే ఉన్నాడు. జరిగిన విషయాన్ని కొడుకు డేనియల్ తండ్రికి ఫోన్ చేసి తెలిపాడు. ఓటెరా స్థానిక టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ.. 'ఇది విన్న తర్వాత నేను వణికిపోయాను. నేను పూర్తిగా ఆశ్చర్యపోయాను. ఇంత బలంతో మా ఇంటి మీద పడటంతో బాగా నష్టం వాటిల్లింది." అని పేర్కొన్నాడు. ఈ సంఘటన మార్చి 8 న జరిగింది.

# బీజేపీకి మద్దతు ఇచ్చేది లేదు.. తేల్చి చెప్పిన బీజేడీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 24: బిజూ జనతాదళ్ (బీజేడీ) అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ తన పార్టీకి చెందిన 9 మంది రాజ్యసభ సభ్యులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. జూన్ 27 నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు ఎగువ సభ సమావేశాలలో బలమైన ప్రతిపక్ష పాత్రను పోషించాలని పట్నాయక్ వారికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను తగిన రీతిలో లేవనెత్తాలని ఎంపీలను కోరారు. సమావేశం అనంతరం రాజ్యసభలో పార్టీ నేత సస్మిత్ పాత్ర మీడియాతో మాట్లాడుతూ.. 'ఈసారి బీజేడీ ఎంపీలు కేవలం సమస్యలపై మాట్లాడటానికే పరిమితం కానున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒడిశా ప్రయోజనాలను విస్మరిస్తే ఉద్యమించాలని నిర్ణయించాం' అని తెలిపారు. ఒడిశాకు ప్రత్యేక హోదా డిమాండ్‌ను లేవనెత్తడమే కాకుండా.. రాష్ట్రంలో మొబైల్ కనెక్టివిటీ, తక్కువ సంఖ్యలో బ్యాంకు శాఖల సమస్యను కూడా పార్టీ ఎంపీలు లేవనెత్తుతారని సస్మిత్ పాత్ర తెలిపారు. మరోవైపు.. బొగ్గు రాయల్టీలో సవరణ చేయాలన్న ఒడిశా డిమాండ్‌ను గత 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని.. వారికి దక్కాల్సిన వాటా దక్కకుండా పోతుందన్నారు. రాజ్యసభలో 9 మంది ఎంపీలు బలమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని సుస్మిత్ పాత్రా తెలిపారు.

# పాపం ఇంత కష్టం పగోనికి కూడా రావొద్దు

## 'చెల్లితో మొగడు జంప్!... మామతో తల్లి జంప్'..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 24: చేతుల్లో ఏడాది వయసున్న చిన్నారి.. కట్టుకున్న భర్త సొంత చెల్లితో పరారయ్యాడు. పుట్టింటికి వచ్చి తల్లికి తన కష్టం చెప్పుకుని కన్నీరు పెట్టుకుంటే.. అత్తింటి వారి నిర్వాకాన్ని కడిగిపారేస్తానంటూ విసురుగా వెళ్లిన ఆమె తల్లి ఎన్నాళ్లైనా తిరిగి రాలేదు. తల్లి, చెల్లి, భర్త.. ఈ ముగ్గురూ ఏమైపోయారో తెలియక కంగారు పడుతున్న ఆ ఇల్లాలికి ఊహించని ట్విస్టులు ఒకటి తర్వాత ఒకటిగా అందాయి. ఎక్కడికి వెళ్లాలో, ఏం చేయాలో తెలియక చివరకు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంతో ఈ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. విచారణలో పోలీసులకు తెలిసిన నిజం మరో బిగ్ బ్రేకింగ్ అయ్యింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లోని సక్ర థానా ప్రాంతంలో ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్ ఫరీద్‌పూర్ గ్రామానికి చెందిన సుధా కుమారి అనే మహిళకు బోచాహన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరాజీ భగత్ కుమారుడు ఛోటూ అనే యువకుడితో 2021లో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఓ కూతురు ఉంది. వివాహానంతరం వీరి కాపురం కొంతకాలంపాటు సజావుగానే సాగింది. గత కొన్ని నెలలుగా హఠాత్తుగా భర్త ఛోటూ సుధా కుమారితో సోదరితో ఫోన్‌లో మాట్లాడటం ప్రారంభించాడు. కానీ అలా ఫోన్లలో మాట్లాడుకుంటూ వీరిరువురు ప్రేమలో పడ్డారు. గమనించిన సుధ క్యాజువల్‌గా తీసుకుంది. వీరి సంబంధం ఇంత దూరం వెళ్తుందని ఆమె ఊహించలేదు. కానీ ఓ రోజు భర్త ఛోటు, సోదరి ఉన్నట్టుండి కనబడకుండా పోయారు. ఆ తర్వాత ఆరా తీయగా.. భర్త ఛోటూ జూన్ 2వ తేదీన తన సోదరిని వివాహం చేసుకుని, ఇద్దరూ కలిసి పారిపోయాడని తెలిసి అవాక్కైంది. దీంతో పుట్టింటికి వెళ్లి తల్లి తల్లి ఫూల్ కుమారికి విషయం చెప్పింది. సంగతేంటో తెలుసుకోవడానికి సుధ తల్లి ఫూల్ కుమారి.. ఆమె అత్తవారింటికి వెళ్లి అసలు సంగతేంటో తేల్చుకుని వస్తానని చెప్పి వెళ్లింది. ఇక్కడే కథలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. అలా వెళ్లిన తల్లి ఎన్ని రోజులైనా తిరిగి రాకపోవడంతో సుధ ఆందోళన చెందింది. తల్లి కోసం వెదుక్కుంటూ మెట్టింటికి వెళ్లగా అక్కడ స్థానికులు చెప్పింది విని ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఎందుకంటే.. సుధ తల్లి తన మామ బిరజి భగత్‌తో కలిసి గ్రామం విడిచి పారిపోయిందని తెలిసింది. వీరిద్దరు కూడా ఢిల్లీలో నివసిస్తున్నట్లు ఎలాగో తెలుసుకుంది. దీంతో ఏం చేయాలో పాలుపోక పోలీసులను ఆశ్రయించింది. తన తల్లి, కట్టుకున్న భర్త ఇద్దరికీ ఫోన్లు చేస్తుంటే ఎవరూ స్పందించడం లేదని.. తన గతేంకానంటూ రోధించింది. తన ఏడాది వయసున్న కూతురితో కలిసి ఇంటింటికి తిరుగుతున్నానని, దయచేసి తనకు సాయం చేయాలని పోలీసులను అభ్యర్థించింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
మంగళవారం 25 జూన్ 2024

# వాట్ ఏ కాంబినేషన్ .. రజినీకాంత్, సల్మాన్ ఖాన్ మల్టీస్టారర్..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటారు సల్మాన్ ఖాన్ , రజినీకాంత్. ఈ ఇద్దరికీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఈ క్రేజీ స్టార్ హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది.. మూవీ లవర్స్, అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. ఈ అరుదైన కాంబినేషన్ వినోదాన్ని అందించేందుకు రెడీ అయింది. ఇంతకీ తలైవా ను, సల్లూభాయ్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోయే డైరెక్టర్ ఎవరనుకుంటున్నారా..? యంగ్ ఏజ్‌లోనే స్టార్ హీరోలతో సినిమాలు చేసే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న కోలీవుడ్ దర్శకుడు అట్లీ. గతేడాది జవాన్‌తో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేసిన అట్లీ సల్మాన్‌ఖాన్‌తో పాన్ ఇండియా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుంది.



**చూసి ముర్వాలే**

# ‘చిరుత’ బ్యూటీ ఇప్పుడేం చేస్తోంది? పిల్లలు, కళ్లు మూసుకోండమ్మా!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: నేహా శర్మ.. ఈ పేరు కంటే ‘చిరుత’ బ్యూటీ అంటేనే ఎక్కువ మందికి గుర్తు ఉంటుంది. ఎందుకంటే.. ఆమె తెలుగులో చేసినవి రెండే సినిమాలు. చిరంజీవి తనయుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ఫస్ట్ మూవీ ‘చిరుత’. పూరి జగన్నాథ్ ఈ మూవీని తెరకెక్కించారు. నేహాకు కూడా తెలుగులో ఇదే ఫస్ట్ మూవీ. ఈ మూవీ హిట్ కొట్టినా పెద్దగా అవకాశాలు రాలేదు. రెండేళ్ల గ్యాప్ తర్వాత వరుణ్ సందేశ్‌తో ‘కుర్రాడు’ మూవీలో నటించింది. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడంతో మళ్లీ టాలీవుడ్‌లో అడుగుపెట్టే సాహసం చెయ్యలేదు.తెలుగు ఇండస్ట్రీలో అవకాశాలు రావని కన్ఫార్మ్ చేసుకున్న ఈ బ్యూటీ.. తెలివిగా బాలీవుడ్‌లో తిష్ట వేసింది. అందివచ్చిన అవకాశాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఆమె సోషల్ మీడియా ద్వారా తన టాలెంట్ చూపిస్తోంది. అందాల ఆరబోతతో కుర్రాళ్లను చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఆమెకు తన సోదరి ఐషా శర్మ కూడా తోడైంది. ఇద్దరూ తమ గ్లామర్‌తో దుమ్ముదులుపుతున్నారు.మరోవైపు నేహా శర్మ రాజకీయాల్లోకి కూడా వస్తుందనే టాక్ వినిపించింది. ఇందుకు కారణం ఆమె తండ్రి అజయ్ శర్మ. తాజా ఎన్నికల్లో ఆయన బీహార్‌లో బగల్‌పూర్ నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ, గెలుపొందలేదు. నేహా శర్మ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయేన్సర్‌గా రాణిస్తోంది. ఇప్పటికే ఆమెకు 21 మిలియన్ పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె ప్రస్తుతం వివిధ బ్యూటీ, టెక్స్‌టైల్ బిజినెస్‌లు రన్ చేస్తోందని, ఆమె నెట్‌వర్త్ సుమారు రూ.25 కోట్ల వరకు ఉంటుందని సమాచారం.

# పోలీసాఫీసర్ గా విజయశాంతి.. లేడీ సూపర్ స్టార్ ఈజ్ బ్యాక్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: ఒకప్పుడు కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసి లేడి సూపర్ స్టార్, లేడి అమితాబ్ అనిపించుకుంది విజయశాంతి. విజయశాంతి పోలీసాఫీసర్ రోల్ చేస్తే సినిమా అదిరిపోవాల్సిందే. ఎంతోమంది మహిళలకు విజయశాంతి ప్రేరణగా నిలిచింది. సినిమాల్లో విజయశాంతి యాక్షన్ అదరగొట్టేసింది. కానీ రాజకీయాలతో కొన్నాళ్ళు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విజయశాంతి కొన్నాళ్ల క్రితం మహేష్ బాబు సరిలేరు నీకెవ్వరు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది.ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో విజయశాంతి మంచి మంచి కథలను సెలెక్ట్ చేసుకొని దూసుకెళ్లాలని ట్రై చేస్తుంది. ఈ క్రమంలో కళ్యాణ్ రామ్ 21వ సినిమా ఒప్పుకుంది. ఈ సినిమాలో విజయశాంతి మళ్ళీ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించబోతుంది. నేడు విజయశాంతి పుట్టిన రోజు కావడంతో కళ్యాణ్ రామ్ సినిమా నుంచి విజయశాంతి గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ లో యాక్షన్ సీక్వెన్స్ తో అదిరిపోయే డైలాగ్స్ తో విజయశాంతి పోలీస్ డ్రెస్ లో అదరగొట్టింది. ఈ గ్లింప్స్ చూసి లేడి సూపర్ స్టార్ ఈజ్ బ్యాక్ అని అంటున్నారు. గ్లింప్స్ లో.. వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది. వేసుకుంటే యూనిఫామ్ కి పౌరుషం వస్తుంది. తనే ఒక యుద్ధం. నేనే తన సైన్యం అనే కళ్యాణ్ రామ్ వాయిస్ ఓవర్ తో పవర్ ఫుల్ గా డైలాగ్స్ చెప్పించారు. మీరు కూడా ఈ విజయశాంతి పవర్ ఫుల్ గ్లింప్స్ చూసేయండి..




# టైట్ డ్రెస్‌లో యంగ్ హీరోయిన్ ఎక్స్‌పోజింగ్.. అందాలన్నీ బయటపడ్డాయిగా!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: సాధారణంగా సినిమాల్లో రాణించాలంటే అందం, టాలెంట్ మాత్రమే ఉంటే సరిపోదు. దానికి తగ్గట్లుగా అదృష్టంతో పాటు కథల ఎంపికలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఇవి లోపించడం వల్లే ఎంతో మంది కెరీర్‌లను సక్సెస్ చేసుకోవడం లేదు. అలాంటి వారిలో ప్రియాంక జవాల్కర్ ఒకరు. ఈ పిల్ల తాజాగా వదిలిన ఫొటోలను మీరే చూడండి!

# పరుగు హీరోయిన్ పరువాల ప్రదర్శన.. రెచ్చగొట్టేలా లేటెస్ట్ పిక్స్ ..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: టాలీవుడ్‌లో నటించే హీరోయిన్లలో చాలా మంది ఎంతో పద్ధతిగా కనిపించేవారు. కానీ, ఇప్పుడు మాత్రం ఎక్కువ శాతం మంది భామలు అందాలను ఆరబోస్తూ రెచ్చిపోతోన్నారు. ఫలితంగా సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నారు. అలాంటి వారిలో పూనమ్ బజ్వా ఒకరు. ఈ భామ తాజాగా కొన్ని పిక్స్ వదిలింది.



# వయసు పెరిగినా ...వన్నె తరగని క్యాథరీన్ త్రెసా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 24: క్యాథరీన్ త్రెసా కొన్ని వ్యక్తిగత కారణాలు, అలాగే ఆరోగ్యపరమైన సమస్యలు రావడంతో కొన్ని అవకాశాలు వదులుకొని వాటిపై దృష్టిపెట్టింది.క్యాథరీన్ త్రెసా తెలుగు సినిమా పరిశ్రమలో టాప్ హీరోయిన్ స్థాయికి ఎదిగిన అందాల భామ. అగ్ర హీరోలందరితో కలిసి నటించింది. ఇటీవల ఆమె స్టార్ పోటీలో వెనుకపడింది. క్యాథరీన్ త్రెసా ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. ఆమె ఫోటోలు ట్రెండింగ్‌గా మారాయి.క్యాథరీన్ త్రెసా తాజా ఫోటోషూట్‌లో ఆమె ఫోటోలు అందర్నీ ఆకట్టుకొంటున్నాయి. వయసు పెరుగుతున్నా తరగని అందంతో మెరిపిపోతున్నది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838